


# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం జనవరి 21 , 2024 | 10 పేజీలు


## ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు మహిళలు సైనికులుగా ఎదగాలి

### - బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 జనవరి సూర్య మేజర్ న్యూస్**

బాలికలు, మహిళలు, ఉద్యోగినులు ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సైనికులుగా ఎదిగి సిద్ధంగా ఉండాలని బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులపై నిర్వహించిన స్మార్ట్ యోదా మహిళా స్వశక్తి కార్యక్రమంలో ఆదిలాబాద్ మహిళా స్వశక్తి సమన్వయకర్త మాధవి తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలు తమ నిత్యజీవితంలో ఎన్నో రకమైన లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, వరకట్న వేధింపులకు గురవుతున్నారని, ఉద్యోగులు తాము పనిచేసే కార్యాలయాలలో పై అధికారుల వేధింపులకు గురవుతున్నారని అన్నారు. ప్రతి బాలిక, విద్యార్థిని, ఉద్యోగిని, మహిళ గుండె నిబ్బరంతో ఉండి ఎలాంటి పరిణామాలనైనా మనోధైర్యంతో ఎదుర్కొనే విధంగా సన్నద్ధమవ్వాలని, ప్రతి మహిళ ఓ సైనికురాలిగా ఎదగాలని అన్నారు. సమాజంలో బాలికలు, మహిళలు, ఉద్యోగినులు తమ దయనందిన జీవితంలో ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులపై కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం-ఆసిఫాబాద్ విద్యార్థులకు లఘు చిత్రమును ప్రదర్శించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొనే చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, జిల్లా విద్యాధికారి అశోక్, ఉద్యోగులు, షి టీం సభ్యులు, విద్యార్థినులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు లేనట్టేనా..?




**ఆదిలాబాద్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్:**

పంచాయతీల సర్పం చుల పదవీ కాలం మరో 18 రోజుల్లో ముగియ నుంది. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. చేయలేదు. ఇప్పట్లో జీపీ ఎన్నికలు నిర్వహించే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టమవుతోంది. మూడు నెలల్లో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలపై గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రభావం చూపే అవకాశాలున్నాయని,కావున ఈ ఎన్నికలను వాయిదా వేయడమే మంచిదని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. జీపీ పాలక మండళ్లపదవీ కాలం ముగిస్తే పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన విధించడమో లేక,ప్రస్తుత సర్పంచ్లను పర్సన్ ఇన్చార్జిగానియమించడమో చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2005,2011లలో పంచాయతీల పాలక వర్గాల పదవీకాలం ముగిశాక, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు తెరలేపింది.

తరువాయి...2లో

## అభివృద్ధి అనేది నిరంతర కార్యక్రమం

### - రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్థసారథి

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

ఏ రంగంలోనైనా అభివృద్ధి అనేది నిరంతర కార్యక్రమమని, వినూత్న ఆలోచన, క్రమశిక్షణతో సృజనాత్మకను జోడించి ఎన్నో సృష్టించవచ్చుని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్థసారథి అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఔత్సాహిక సినీ, టివి, దర్శకుల, రచయితల శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, తెలుగు సినీ దర్శకుల సంఘం ప్రధాన కార్యదర్శి వి.యన్. ఆదిత్య, తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల డి. సురేష్కుమార్తో కలిసి హాజరయ్యారు. తరువాయి...6లో




## భూ నిర్వసితులకు ఉద్యోగాలు కల్పించాలని మందమర్రి జి ఎమ్ కు వినతిపత్రం

**బెల్లంపల్లి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

ఓపెన్ కాస్ట్లో భూమి కోల్పోయిన వాళ్లకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలని,అలానే కాసిపేట మండలంలోని సింగరేణికి సంబంధించి రెండు మైనులు,ఓపెన్ కాస్ట్, సోలార్ ఉన్నాయ్.కాని సింగరేణి నుండి తగిన నిధులు రావట్లేదాని కాబట్టి సి ఎస్ ఆర్ నిధుల నుండి కాసిపేట మండలంలో గ్రౌండ్కు చుట్టూ పెన్షన్,మరియు వాటర్ ఫేసిలిటి, లైబ్రరీ అలాగే ఓపెన్ జిమ్లు, కాసిపేట ముత్యంపల్లిలో ఏర్పాటు చేయాలనీ జనరల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు..కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం పోలీస్ పరేడ్, జాతీయ పతాకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు,ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహూకరణ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమాలకు హాజరయ్యే ముఖ్య అతిథులకు, ప్రజాప్రతినిధులు,ప్రజలకు త్రాగునీరు,టెంట్లు వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి సందేశానికి ఈనెల 22లోగా అధికారులు తమ శాఖలకు సంబంధించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఆయా శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా స్టాల్స్ ఏర్పాటుతోపాటు శకటాలను రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఇచ్చే ప్రశంసా పత్రాలను సిబ్బంది పేర్లను పంపించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి గణతంత్రదినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ఆర్డీఓ స్రవంతి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బోథ్ లో ముజ్గి మల్లన్న పల్లకి ఊరేగింపు

**బోథ్, జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం ముజ్గీ మల్లన్న, గ్రామంలోని ముజ్గి మల్లన్న దేవాలయం నుంచి భక్తులతో పాదయాత్ర ప్రారంభమైన మల్లన్న పల్లకి పల్లకి పాదయాత్ర శనివారం బోథ్ మండల కేంద్రంలోని పలు వీధుల గుండా దర్శనం ఇవ్వడంతో పలువురు భక్తులు పల్లకిలో ఉన్న ముజిగి మల్లన్న పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లన్న భక్తులైన మహేష్ గణేష్, మల్లేష్లు మాట్లాడుతూ 70 సంవత్సరాలు నుంచి తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం ముజిగి మల్లన్న దేవాలయం నుంచి ప్రారంభమైన 60 రోజులు పల్లకి పాదయాత్ర నిర్మల్ సారంగాపూర్ గుడిహత్నూర్ ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రలో బయలుదేరుతుంది మహారాష్ట్ర నుంచి పాట్నా లోని పుణ్యనది అయినటువంటి గంగాలో ముజిగ మల్లన్న స్నానం చేయించి అనంతరం తిరిగి ప్రయాణంలో మల్లన్న దేవాలయానికి తీసుకువచ్చి మల్లన్న ప్రోక్షణం చేసి పునప్రతిష్ఠన చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ముజ్గి గ్రామంలో మాఘ పూర్ణిమ రోజు నుంచి ఐదు రోజుల పాటు ముజ్గి మల్లన్న జాతర కొనసాగుతుందని అన్నారు. ఈ ఐదు రోజులలో మొదటి రోజు మల్లన్న కళ్యాణం ఉత్సవం రెండవ రోజు నల్లకుండలు బోనాల పండుగ మూడవరోజు రథం ఊరేగింపు మహోత్సవం,నాలుగవ రోజు నాగవల్లి కార్యక్రమం 5 వ రోజు అగ్నిగుండం ప్రవేశము



ఉంటుందని మహేష్ మహారాజ్,గణేష్ మహారాజ్ ,తెలిపారు ఈ పల్లకి కార్యక్రమంలో బొల్లారం అశోక్ జ్యోతి వర్మ మాధవ్ పోశెట్టి విజయలక్ష్మి భాగ్యలక్ష్మి ముజ్గి మల్లన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

**... పదవీ కోల్పోయిన వైస్ చైర్మన్ గిరీష్ కుమార్ ...భారీ పోలీస్ బందోబస్తు మధ్య అవిశ్వాస సమావేశం**

**కాగజ్ నగర్ ,జనవరి20,సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏకైక మున్సిపాలిటీగా ఉన్న కాగజ్ నగర్ బల్దియాలో శనివారం భారీ పోలీస్ బందోబస్తు మధ్య అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరీష్ కుమార్ లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు గత డిసెంబర్ 20న కాగజ్ నగర్ బల్దియా కు 24 మంది మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్ళి డిఆర్ ఓ సురేష్ కు వినతి పత్రాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఉదయం 11.30






గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో అవిశ్వాసం పై ఆర్డిఓ కె. సురేష్ సమావేశం నిర్వహించారు. శిబిరాలకు వెళ్ళిన మెజారిటీ కౌన్సిలర్లు ఉదరం ప్రత్యేక వాహనాల్లో మున్సిపల్ కార్యాలయానికి చేరుకోగా కోరంలోని 21 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలకడంతో చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరీష్ కుమార్ లు తమ పదవులు కోల్పోయారు. చైర్మన్ హోదాలో మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన సద్దాం హుస్సేన్ అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కౌన్సిలర్ పదవిలో బయటకు వెళ్ళి పోయారు.

# ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు లేనట్టేనా..?

మొదటి పేజీ తరువాయి...

### ఎన్నికలపై ప్రకటన చేయని ప్రభుత్వం

పంచాయతీ ఎన్నికలపై కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. సర్పంచ్ గా పోటీ చేద్దామనుకున్న వారి ఆశలు నీరుగారుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి గ్రామాన్ని అభి వృద్ధి చేద్దామనుకున్న వారు నిరాశలో ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున.. పంచాయతీ ఎన్నికల్లో ఒకరికి మద్దతిస్తే మరి కొందరు పార్టీకి దూరమయ్యే అవకాశం ఉన్నందున, ఈ ప్రభావం లోక్సభ ఎన్నికలపై పడే అవకాశం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై దృష్టిపెట్టలేదని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

### రిజర్వేషన్లపై నెలకొన్న సందిగ్ధం

రాష్ట్రంలో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నిక లను మూడు విడతలుగా నిర్వహించారు. మొదటి విడత జనవరి 21న, రెండో విడత జనవరి 25న, మూడో విడత జనవరి 30న నిర్వహించారు. ఫిబ్ర. వరి 2న సర్పంచ్లు ప్రమాణస్వీకారం చేశారు. పంచాయతీలకు ఐదేళ్లకోసారి రిజర్వేషన్లు ప్రక టించి ఎన్నికలు నిర్వహిస్తారు. గత ప్రభుత్వం చట్ట సవరణ చేసి స్థానిక సంస్థల్లో పదేళ్లకోసారి రిజర్వే షన్లను సవరించాలని నిర్ణయించింది. ఈ నిబంధన ప్రకారం గత ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లనే ఇప్పుడూ అమలు చేయాలి.అయితే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లను కొనసాగించేందుకు ఆసక్తి చూపడం లేదు. పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి 1తో ముగుయనుంది.3 నెలల్లో లోక్సభ ఎన్నికలు ఉన్నందున్న పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కొత్తగా రిజర్వేషన్లు ప్రకటించి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయంతో ప్రభుత్వం ఉందని సమాచారం.

### అధికారుల పాలనకు కసరత్తు

గ్రామ పంచాయతీల పాలనకు ప్రత్యేక అధికారులను నియమించేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, ఆరఐ, ఎంపీవో, ఎంఈవో, ఈజీఎస్, సర్వేయర్లు, ఐకేపీ సిబ్బందిని ప్రత్యేకాధికారులుగా నియమించే పనిలో పంచా యతీరాజ్ అధికారులున్నారు

### పంచాయతీల పాలన ఎవరికి?

ఇప్పట్లో పంచాయతీలకు ఎన్నికలు జరిగే అవకాశం లేనందున ఫిబ్రవరి 2 నుంచి పంచాయతీల్లో పాలన ప్రత్యేక అధికారుల చేతికా? లేక పర్సన్ ఇన్ చార్జిలకా అనేది చర్చనీయాంశంగా మారింది. దీనిపై ప్రభుత్వం త్వరలోనే ఓ విధానాన్ని ప్రకటిం చనుంది. జీవో113 ప్రకారం పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకుంటే ప్రత్యేకాధికారులు గానీ లేదా తాజా మాజీ సర్పంచ్లనే పర్సన్ ఇన్చార్జీలుగా నియమించే అధికారం ప్రభుత్వానికి ఉంది. పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన నియమిస్తే పరిపాలన సాఫీగా సాగే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సర్పంచ్ అనే పర్సన్ ఇన్చార్జిలుగా నియమించడానికి కొత్త ప్రభుత్వం సముఖత చూపదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే సర్పంచుల్లో ఎక్కువ శాతం మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. లోక్సభ ఎన్నికల్లో లబ్దిపొందాలంటే పంచాయతీల పాలన అధికారులకు అప్పగిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అభిప్రా యంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## రైల్వే సాధన కమిటీ దీక్షలకు సీపీఎం సంపూర్ణ మద్దతు

**అదిలాబాద్, జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ , రైల్వే లైన్ సాధన కమిటీ చేస్తున్న పోరాటానికి ,రిలే నిరాహార దీక్షలకు సీపీఎం పార్టీ మరియు ప్రజాసంఘాలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియ జేశారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ ,ఆదిలాబాద్ జిల్లా ను అభివృద్ధి చేయడానికి అన్ని వనరులు ఉన్నప్పటికీ అల్లుని నోట్లో చని అన్నట్లుగా పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వెనుక వేయబడ్డది . ఆదిలాబాద్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేస్తే రవాణా సౌకర్యంతో పాటు ,జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉన్నది . బీజేపీ నీ ఇక్కడి ప్రజలు ఆదరించారు .ఎంపీతో పాటు రైల్వే లైన్ దిశగా ఉన్న ఆదిలాబాద్,నిర్మల్,ఆర్మూర్ ,కామారెడ్డి వరకు బీజేపీ ఎం.ఎల్.ఏ.లను గెలిపించారు . రైల్వే లైన్ మంజూరు చేసి ప్రజల రుణం తీర్చుకోవాలి . మార్చిలో బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజల వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లంక రాఘవులు ,బండి దత్తాత్రి తో పాటు సీఐటీయూ రాష్ట్ర నాయకులు వై.సోమన్న , జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ ,ఎం ,గంగన్న ,నవీన్ ,లింగాల చిన్నన్న ,అగ్గిమల్ల స్వామి,ఆర్ .సురేందర్,పండుగ పోచన్న,దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం, 21 జనవరి 2024

# ప్రభుత్వ పాఠశాలలో మొదలైన ఎన్నికల సందడి

' ఎస్ఎంసీ ఎన్నికలకు సన్నాహాలు
' 20 న నోటిఫికేషన్ జారీ
' 29న చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు ఎన్నికలు

**ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల సందడి మొదలు అయ్యింది. జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)లకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణ పాఠశాలల తోపాటు కేజీబీవీలు, మోడల్ పాఠశాల తదితర పాఠశాలల్లో కొత్త కమిటీ లను ఈ నెల 29న ఎన్నుకోనున్నారు. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవ సేన,ఉత్తర్వులు జారీచేశారు.**

ఆదిలాబాద్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్

జిల్లాల్లో 2019, డిసెంబర్లో విద్యాకమిటీలను ఎన్నుకున్నారు. ఆతర్వాత పాత కమిటీల పదవీకాలాన్ని ఆరు నెలల చొప్పున పొడిగిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో నాలుగే ళ్ల తర్వాత కొత్త కమిటీలను ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహించడానికి నిర్ణయించారు. ఎస్ఎంసీ ఎన్నికల్లో ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ను ఎన్నుకుంటారు. విద్యార్థుల తల్లిదండ్రులు చేతులెత్తే విధానం ద్వారా ఈ ఎన్నికలు జరుగుతాయి. కొత్తగా ఎన్నికైన కమిటీల పదవీకాలం రెండేళ్లపాటు ఉంటుంది. ఈ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 20వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడంతోపాటు విద్యార్థుల తల్లి దండ్రుల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శిస్తారు. 22వ తేదీన తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 24న తల్లిదండ్రుల తుది జాబితాను వెల్లడిస్తారు. 29న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు సభ్యులతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించి అదే రోజు 2గంటల నుంచి 4 గంటల వరకు తొలి విద్యాకమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీల విధులు

' ఎస్ఎంసీలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తే పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరడంతోపాటు విద్యా ప్రమాణాలు పెరిగి అంతిమంగా విద్యార్థులకు లాభం చేకూరుతుంది. 'పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించాలి. 'మధ్యాహ్న భోజనం, పాఠశాల నిధుల వినియోగం, స్వాతంత్ర్య దినోత్సవం, తదితర ప్రత్యేక దినాల నిర్వహణను పర్యవేక్షించాలి. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక, పరిశోధనలు తదితర అంశాల్లో ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందించాలి. 'పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, సరిపడా తరగతి గదులు, వసతుల కల్పనకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలి. స్థానిక దాతల నుంచి విరాళాలు సమ కూర్చడంపై కూడా శ్రద్ధచూపాలి. 'తల్లిదండ్రులు, ఇతర సమావేశాలకు విధిగా హాజరయ్యేలా చూడాలి. ఉపా ద్యాయులతో సఖ్యతగా పని చేయాలి.

## చేయకూడనివి.

' స్కూల్ గ్రాంట్స్ వినియోగంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో ఎస్ఎంసీ చైర్మన్కు జాయింట్ చెక్ పవర్ ఉంటుంది.' నిధుల వినియోగంపై ప్రధానోపా ధ్యాయుడితో కలిసి పనిచేయాలి.




అంతేగానీ వ్యక్తిగత లాభాపేక్షతో చెక్ పై సంతకాన్ని ఆసరాగా తీసుకొని ఇబ్బంది పెట్టవద్దు,' ఉపాధ్యాయులపట్ల అమర్యాదగా వ్యవహరించకూడదు. హాజరుపై అనుమానాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి. నేరుగా చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు జారీ చేయవద్దు.' కమిటీని బాధ్యతగా మాత్రమే పరిగణించాలి, కానీ అధికారంగా వ్యక్తిగత హోదాగా పరిగణించరాదు.' సొంత పిల్లల మార్కులు, హాజరు, తదితర ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బందిపై ఒత్తిడి తేవద్దు. 'ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్ట్రార్,' అంతిమంగా పాఠశాల ప్రతిష్టకుభంగం కలిగించకూడదు.

## పాఠశాలల బలోపేతంపై దృష్టి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దృష్టిసారించింది. నాలుగేళ్లుగా పాఠశాలలకు కమిటీలు లేకపోవడంతో జవాబుదారీతనం లేకుండా పోయిందన్న చర్చసాగింది. ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీల మధ్య సమన్వయం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడంకోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలేని ఊరు ఉండ వద్దని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. త్వరలోనే మెగా డీఎస్సీ వేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా లేకుండా చూడనున్నారు. దీంతోపాటు నిర్దేశించిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఉండేలా ఉపాధ్యాయులతోపాటు కమిటీలు కూడా కృషి చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠ శాలలకు ప్రైవేట్ పాఠశాలలతో పోటీ ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చి విద్యార్థులను ఆకర్షించనున్నారు. గత ప్రభుత్వం మన ఊరు-మనబడి పేరుతో పాఠశాలలకు నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే మొదటి విడత ఇంకా పనులు పూర్తికాలేదు. మౌలిక సదుపాయాలు కల్పిస్తే పాఠశాల స్థితిగతులు మెరుగుపడనున్నాయి. ఆయా పాఠశాలల్లో నీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా తదితర సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ సౌకర్యాలు కల్పిం చడంతోపాటు పాఠశాలల్లో కమిటీలు ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయులు, కమిటీల భాగస్వామ్యంతో గణనీయంగా పాఠ శాలల్లో మార్పులు వస్తాయని భావిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 1,223 ప్రాథమిక 914 యూపీఎస్ 107 ఉన్నత పాఠశాలలు 202 ఉన్నాయి.

## నేటి నుంచి ఎన్నికల ప్రక్రియ

ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల ప్రక్రియ నేటినుంచి ప్రారంభంకానుంది. కమిటీ కాల పరిమితి రెండేళు




,,కమిటీలోని సభ్యుల పిల్లలు ఆ లోపు పాఠశాలను వీడితే తల్లిదండ్రుల కమిటీ సభ్యత్వం రద్దవుతుంది. వారిస్థానంలో నూతన సభ్యులకు అవకాశం కల్పిస్తారు. చేతులెత్తే, అభిప్రాయ సేకరణ విధానంలో అవసరమైతే బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహి స్తారు. ఎన్నికల కమిటీ కన్వీనర్గా ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తారు. ఈ మేరకు ఈ నెల 20న నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో ఎన్నికల షెడ్యుల్ను ప్రకటిస్తారు. అయితే తప్పనిసరిగా ఆ సమావేశానికి 50శాతం తల్లిదండ్రులు హాజరు కావాల్సిఉంటుంది. తల్లిదండ్రుల్లో ఒకరికి మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. తల్లిదం డ్రులులేని పిల్లల సంరక్షకులు కూడా ఓటర్లే.

## షెడ్యూల్ ఇలా

' 20వ తేదీన తల్లిదండ్రుల సమావేశం. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.' 22, 23వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై అభ్యం తరాల స్వీకరణ.' 23న అభ్యంతరాల పరిశీలన.' 24న తుది ఓటరు జాబితా ప్రకటన,' 29న ఎస్ఎంసీ ఎన్నికలు, ఫలితాల ప్రకటన, తొలి సమావేశం నిర్వహణ.

## యాజమాన్య కమిటీలు ఇలా..

' ఒకటి నుంచి 8వ తరగతి పిల్లల తల్లిదండ్రులకు మాత్రమే ఎస్ఎంసీ కమిటీలకు అర్హులు.' పిల్లల తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకులలో ఒకరు మాత్రమే కమిటీకి ఎన్నికవుతారు.' ప్రతీతరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాలి. వీరిలో ఒకరు ఎస్సీ, ఎస్టీ, అనాథ, హెచ్ఐవీ తదితర వర్గాల కుటుంబాలకు చెందిన కుటుంబాల పిల్లలకు చెందిన తల్లిదండ్రులు, బలహీన, మైనార్టీ వర్గాల నుం చి ఒకరు, జనరల్ (కులమతాలకు సంబంధం లేకుండా) నుంచి ఒకరు ఉండాలి.' ఈ ముగ్గురిలో తప్పనిసరిగా ఇద్దరు మహిళలుండాలి.' ఎన్నికైన సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకుంటారు. వీరిరువురిలో ఒకరు మహిళ తప్పనిసరి. 'ఎన్నికైన మిగతావారు కమిటీ సభ్యులుగా కొనసాగుతారు.' ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్గా ఉంటారు. అలాగే ఎక్అఫీషియో సభ్యులుగా ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో నామినెట్ చేసిన ఉపాధ్యాయుడు (మహిళా ఉపాధ్యాయులకు తొలి ప్రాధాన్యం) ఉంటారు.' పాఠశాల ఏ పరిధిలో ఉంటే ఆ వార్డు సభ్యుడు, పాఠశాల ఆవాస ప్రాంతంలోని అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎం, స్థానిక మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి ఒకరు ఉంటారు.

## పకడ్బందీగా నిర్వహిసాం..
## ...టి.ప్రణీత, డీఈవో

ఎస్ఎంసీ ఎన్నికలను పక డ్బందీగా నిర్వహిస్తాం. ఈ మేరకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 20 నుంచి 29 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఎస్ఎంసీల ఎన్నికలు ఈనెల 29న ఉంటాయి. జిల్లాలో 1,223 పాఠశాల లు ఉన్నాయి. 1 నుంచి 8 తరగతులకు ఎన్నికలు నిర్వహిస్తాం.

# ఐదవ రోజుకు చేరుకున్నరైల్వే లైన్ సాధన రిలే నిరాహార దీక్షలు.

**ఆదిలాబాద్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్,**



ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ నిర్మాణం కోసం రైల్వే లైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు,శనివారం నాటికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా, సాధన కమిటీ వైస్ చైర్మన్ సిర్ర దేవేందర్, రైల్వే లైన్ ఏర్పడితే ఆదిలాబాద్ గుడిహత్నూర్,ఇచ్చోడ, నెరడిగొండ, బోథ్,కుంటాల వాటర్ ఫాల్, పొచ్చర వాటర్ ఫాల్,నిర్మల్,ముప్కాల్, బాల్కొండ,మండలాలకు,జిల్లాలకు ఏవిధమైన లాభం జరుగుతుందో రిలే నిరాహారదీక్షలకు,మద్దతు తెలపడానికి వచ్చిన మద్దతు దారులకు వివరించారు.

# శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా జరుపుకోవాలి-బిజేపి భైంసా మండల ప్రధాన కార్యదర్శి బండారి అశోక్.

**భైంసా,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**



అయోధ్యలో సోమవారం జరిగే శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా భైంసా మండల ప్రజలందరూ ఉదయాన్నే తొందరగా నిద్ర లేచి,స్నానాది కార్యక్రమాలు పూర్తి చేసుకొని,ఇల్లు శుభ్రపరిచి,వాకిట్లో రంగు రంగుల ముగ్గులు వేసి,మామిడి తోరణాలు గుమ్మానికి కట్టి,కనీసం 5 దీపాలు సాయంత్రం వెలిగించి,అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ఇంట్లో ఉన్న కుటుంబసభ్యులందరూ తలపై చల్లుకొని రామ నామ పారాయణం చేయాలని బిజేపి భైంసా మండల ప్రధాన కార్యదర్శి బండారి అశోక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇంటి పైన కాషాయ జండా కట్టాలి అని ప్రజలకు సూచించారు.

## హక్కులు, చట్టాలపై విద్యార్థులకి అవగాహన అవసరం

**కడెం,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థులకు చట్టాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జితిన్ కుమార్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చట్టాలపై అవగాహన సదస్సులో వారు పాల్గొని, మాట్లాడారు. చదువుకునే ఈ వయసులోనే విద్యార్థులు తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవలన్నరు. ప్రతి విద్యార్థి ఒక సంకల్పంతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు . అలాగే విద్యార్థులు విద్యార్థి దశలోనే చట్టాలు చట్టం ద్వారా అందే న్యాయ సేవల పట్ల విద్యార్థులకు తప్పనిసరి తెలిసి ఉండాలన్నారు. బాల్య వివాహాలు బాల కార్మికులు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భాశెట్టి శివకుమార్ , రాజలింగం , పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, ఏఎస్ఐ భీమ్రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న పాఠశాలకు సెలవు ప్రకటించాలి
## టీజీవీపీ ఆర్గనైజేషన్ డిమాండ్



**ఆదిలాబాద్,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**

అయోధ్య రామాలయ విగ్రహ ప్రతిష్టాప నేపథ్యంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 22న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయోధ్య రామాలయం ప్రతిష్టాపనకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, రాము, అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హక్కులపై అవగాహన కల్పించిన సఖి కేంద్రం

**తలమడుగు,,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**




మహిళ హక్కులకై సఖి కేంద్రం ఎప్పుడు పోరాడుతుందని ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం రోజు మహిళల సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళల సాధికారత బాల్యవివాహాలు సఖి కేంద్రం అందించే వివిధ సేవలు సైబర్ నేరాల గురించి బాలికలకు క్లుప్తంగా అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు సఖి కేంద్రం కౌన్సిలర్ నాగమణి జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి కోటేశ్వర్ ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ నిఖిల్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## భైంసా ఎంపీపీని ఘనంగా సన్మానించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు

**భైంసా,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండల ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన అబ్దుల్ రజాక్ ను వారి స్వగృహంలో మిర్జాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.విద్యాధర్,పాఠశాల ఉపాధ్యాయులు కడారి దశరథ్,మల్లికార్జున్,సత్యనారాయణ,శ్రీనివాస్,గజేందర్తదితరులు పాల్గొన్నారు.



## చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## కళాశాల విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు




**భైంసా,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో "బాల్య వివాహం-బ్రతుకు అంధకారం"అనే అంశంపై వ్యాసరచన,ఉపన్యాస పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిమ్మపూడి ఫౌండేషన్ భైంసా డివిజన్ కన్వీనర్ జాదవ్ పుండలిక్ రావు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అతి చిన్న వయసులో వివాహాలు చేసుకోకుండా జీవితంలో స్థిరపడిన తర్వాత వివాహం చేసుకోవాలని సూచించారు.అనంతరం గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయడం వల్ల శారీరక,మానసిక సమస్యలు వెంటాడుతాయని,అంతేకాకుండా అనేక రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి యు.కావేరి,ద్వితీయ బహుమతి సిహెచ్.అశ్విని,తృతీయ బహుమతి కె .అరుణ్ కుమార్,ఉపన్యాస పోటీలో సిహెచ్.అశ్విని గెలుపొందడం జరిగింది.అనంతరం విజేతలకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, ఫౌండేషన్ కో కన్వీనర్ పీసర శ్రీనివాస్ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,అధ్యాపకులు నరేష్ గౌడ్,సత్య శీల,విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ.

**బోథ్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**




బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామపంచాయతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం బోథ్ మండల ఎంపిడిఓ సుశీల్ కూమార్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి, పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో వాడుతున్న గోబార్ గ్యాస్ పారిశుధ్య ఉపాధిహామీ పనులను పరిశీలించి ఎక్కువ మంది కూలీలు పనికి వెళ్లేలా చూడాలని సూచించారు.ఆయన వెంట సర్పంచ్ పంద్రం సుగుణ సెక్రటరీ మిథున్, స్వచ్ భారత్ మిషన్ సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాయణ కథా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని రాంపూర్లో గల ఇస్కాన్ ఆలయంలో జరుగుతున్న శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు, ఇస్కాన్ సంస్థ వారు పాయల్ శంకర్ను శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ ఈరోజు యావత్ ప్రపంచాన్ని హిందూ ధర్మం వైపు మరలేలా చేస్తూ హిందువులలో జాగృతిని కలిగిస్తూ విదేశీయులను సైతం ప్రభావితం చేస్తూ వారందరిని హిందూమతంలోకి తీసుకు వస్తున్న మహా గొప్ప సంస్థ అని అన్నారు.అయోధ్యలో రామ్ లాల్ల విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా యావత్ భారత దేశంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఆలయంలో శ్రీరాముని చరిత్రను స్మరిస్తూ శ్రీరాముని గొప్పతనాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేస్తున్న మహానుభావులు అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను అని అన్నారు, జనవరి 22న జరిగే రాంలల్ల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతి హిందువు శ్రీరామ్ దీవాలిగా జరుపుకోవాలని అన్నారు. సోమవారం 22వ తేదీన పట్టణంలో నిర్వహించే ర్యాలీలో భారీ ఎత్తున హిందు బంధువులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ నిర్వాహకులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా

## నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆదిలాబాదు గ్రామీణ మండలం కచ్ కంటి, అనుకుంట గ్రామాలలో ఆయన పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనకు అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు గా నమోదు చేయించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత, అలాగే మరణించిన, చిరునామా మార్పు వంటి ఓటర్ల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. వికలాంగులు, థర్డ్ జెండర్ల నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రముఖులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల ఓటర్ల వివరాలను జాబితాలో పరిశీలించుకోవాలన్నారు. ఓటరు జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు. అలాగే ఈ నెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలనీ, కార్యక్రమాలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలనీ అన్నారు. పట్టణంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కలెక్టర్ కోరారు. అంతకుముందు గ్రామంలోని నూతన ఓటర్లతో కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం వివరాలు, గణితం టేబుల్స్, పద్యాలను అడిగి సమాధానాలను రాబట్టారు. విద్యార్థులు హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటన లో ఆదిలాబాద్ గ్రామీణ మండలం తహసిల్దార్ దిలీప్ కుమార్, ఆయా బూత్ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.





## అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసిన కుంటాల జడ్పిటిసి

**కుంటాల,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ కావేరి చిల్డ్రన్స్ హాస్పిటల్లో శ్రీవాణి(10) అనే పాపకు అత్యవసర పరిస్థితిలో ఓ నెగటివ్ రక్తం అవసరం అయింది. విషయం తెలుసుకున్న కుంటాల మండలం జడ్పిటిసి బుచ్చన్న వెంటనే రక్తనిధి కేంద్రానికి వెళ్లి ఓ నెగిటివ్ రక్తాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదానం చేసిన జడ్పిటిసిని ఆసుపత్రి సిబ్బంది,రోగి బంధువులు అభినందించారు.



## "రామ్"నామంతో పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

**భైంసా,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య ప్రాథమిక పాఠశాల విద్యార్థులు "రామ్"పేరుతో కూర్చొని శ్రీ రాముని పై వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కుటుంబసమేతంగా వీక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# నాగోబా జాతర గోడ ప్రతుల ఆవిష్కరణ



**ఆదిలాబాద్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా జాతర,పోస్టర్లను శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవనం ఎదుట ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నాగోబా జాతరను ఆదివాసులు,భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,ఎమ్మెల్సీ దండే విట్టల్,రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి, ఐటీడీఏ పిఒ చాహత్ బాజపాయ్,బిఏడ్ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్,ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, అధికారులు,మెస్రం వంశీయులు తదితరులు ఉన్నారు.

# ప్రతి మహిళా ఆర్థిక సాధికారత సాధించాలి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జరుగు తున్న జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కెరమేరి మండలంలో మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ రాణి మాట్లాడుతూ మహిళా సాధికారత, బేటీ బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించడం జరిగింది. మహిళలు ప్రతీ రంగంలో రాణించాలని, మహిళలకు చట్టాలపైన అవగానా కలిగి ఉండాలని,భర్త అతింటి వేధింపులకు గురయ్యే మహిళలు,పనిప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ నం181కి ఫోన్ చేయాలనీ, పాపా, బాబు అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్ట రిత్యా నేరమని, గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ప్రతీ కుటుంబానికి మహిళలే వెన్నుముక అని వారు ఆరోగ్యాంగా ఉండాలని అందుకోసం పోషకావిలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని చెప్పడం జరిగింది. అనంతరం వారి వారి గ్రామాలలో మహిళలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆర్థిక నిపుణుడు సాగర్ మాట్లాడుతూ 10 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిపించాలని, ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని, పొదుపు పథకాల గురించి , సామాజిక రక్షణ పథకాల గురించి వివరిస్తూ నేటి సమాజంలో సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వివరించడం జరిగింది. అనంతరం మహిళా సభలోని ఉపాధ్యక్షురాలు రాధా మాట్లాడుతూ గ్రామాలలో చట్టాలు మరియు ప్రభుత్వ పథకాలపైన అవగానా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రతీ ఒక్కరికి అవగాహన వస్తుందని చెప్పడం జరిగింది,ఏపీఎం జగదీశ్వర్ మాట్లాడుతూ మహిళలకు ఉన్న చట్టాలను, పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఖాందేవుని జాతర పోస్టర్లు విడుదల

**నార్నూర్ జనవరి 20 మేజర్ సూర్య న్యూస్**

ఈ నెల 25 వ తేది నుండి నార్నూర్ మండల కేంద్రంలో ప్రారంభం కానున్న ఖాందేవుని జాతర పోస్టర్లను ఆలయ కమిటీ మరియు నాయకులతో కలిసి శనివారం స్థానిక గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచుల సంఘం రాష్ట్ర బానోత్ గజానంద్ నాయక్ విడుదల చేశారు. తోడసం వంశస్థుల ఆరాధ్య దైవం ఖాందేవునికి ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేసి జాతరను ప్రారంభిస్తారని అన్నారు. జాతర విజయవంతానికి అందరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖాందేవ్ దేవాలయం జాతర వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్ పి ఎస్ సి ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావు, ఉప సర్పంచ్ మహేందర్, ఉత్తం రాథోడ్, రెడ్డి నాయక్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఉర్వేత రుద్దేవ్, ప్యాక్ డైరెక్టర్ కాంతారావు మాజీ ఉప సర్పంచ్ షేక్ దాదే అలి, పిసా కోఆర్డినేటర్ సికిందర్ రాథోడ్, మాజీ ఎంపీపీ రూప్ దేవ్, కరీం ఖాన్, మడవి మాన్కు, సయ్యద్ ఖాసిం, ప్రకాష్, అశోక్, షేక్ అహ్మద్, సభ్యులు బాపూరావు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అనేది నిరంతర కార్యక్రమం

## - రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్థసారథి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా అభివృద్ధి నిరంతర కార్యక్రమమని, సినీ, టి.వి. రంగాలలో రచయితలు, దర్శకులు తమ నూతన ఆలోచన, సృతజనాత్మకతో విమర్శకులు, విశ్లేషకుల ప్రశంసలు పొంది ప్రేక్షకులకు వినోదం అందించేందుకు కృషి చేస్తారని, క్రమశిక్షణతో పని చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఔత్సాహికులు శిక్షణ, సాధన, బోధన ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రతిభతో అవకాశాలను తీసుకొని సాధన చేయగలిగితే మరిన్ని అవకాశాలు వస్తాయని,



తెలుగు సినీరంగం అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు అందుకునే స్థాయికి ఎదగడం గర్వంగా ఉందని తెలిపారు. 1996-99 మధ్య ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్గా పని చేశానని, నాటికి, నేటికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. శిక్షణ శిబిరం రచయితలు, దర్శకులు, క్షేత్ర స్థాయి ఔత్సాహికులకు సువర్ణ అవకాశమని, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. శిక్షణ శిబిరం అనేది ఆరంభం మాత్రమేనని, ఔత్సాహికులు తమ ప్రతిభా నైపుణ్యాలను వినియోగించుకోవాలని, సినీ, టి.వి. రంగాలు విప్లవాత్మక మార్పులు చోటు చేసుకొని విస్తరిస్తున్నాయని అన్నారు. మీడియా విస్తృత స్థాయిలో అభివృద్ధి సాధించడంతో ప్రతి సమాచారం శరవేగంగా ప్రజలకు అందుతుందని, ఇందుకు అనుగుణంగా రచయితలు, దర్శకులు తమ ఆలోచనకు పదును పెట్టాలని అన్నారు. నిరంతర కృషి, పట్టుదలతో సమాజంలో ప్రముఖులుగా ఎదిగి ప్రజల అభిమానాన్ని పొందిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, తక్కువ బడ్జెట్తో షార్ట్ఫిల్మ్, ఇతర అనేక పద్దతుల ద్వారా అనేక మంది తమ గుర్తింపును ప్రపంచానికి చాటారని అన్నారు. ఔత్సాహికుల కొరకు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఔత్సాహికులు తమ భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలని తెలిపారు. గతంలో హైదరాబాద్లో మాత్రమే నిర్వహించే ఈ శిక్షణ శిబిరాలను జిల్లాల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సినీ, టి.వి. రంగంలో ఔత్సాహిక రచయితలు, దర్శకులకు శిక్షణ శిబిరాలు నిర్వహించడంతో మరింత ముందుకు వెళ్ళేందుకు దోహదపడుతుందని, సినీ రంగం అవధులు లేని రంగుల కల అని, ప్రతిభ ఉంటే ప్రతి అవకాశాన్ని అందింపుచ్చుకోవాలని అన్నారు. జిల్లాలోని దర్శకులు, కళాకారులు, రచయితలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని, జిల్లాలో అన్ని రకాల ప్రదేశాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో నదీ పరివాహక ప్రాంతాలు, సింగరేణి బొగ్గు గనులు, అటవీ ప్రాంతం, ఆహ్లాదకరమైన గాంధారి వనం, గాంధారిఖిల్లా లాంటి చారిత్రక ప్రాంతాలు లాంటి అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, సినీ, టి.వి. రంగాలలో సన్నివేశాల చిత్రీకరణకు, డాక్యుమెంటరీ నిర్మాణాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. మార్చి నెలలో నాయకోపోడ్, ఆదివాసీల ఆధ్వర్యంలో జరిగే జాతర ఆకర్షణీయంగా ఉ ంటుందని, ఈ వేడుకను ప్రపంచానికి తెలియజేసే విధంగా జిల్లాకు చెందిన ఔత్సాహికులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం చాకలి ఐలమ్మ డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేయడంతో పాటు తెలంగాణ బుక్, తెలంగాణ ఓరుగల్లు, తెలంగాణ



క్విట్ ఇండియా, తెలంగాణ కోర్సు బుక్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వి.వి.కె. హౌసింగ్ ప్రై. లి. చైర్మన్ విజయ్కుమార్, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం అధ్యక్షులు శ్రీశైలమూర్తి, ఆర్.ప్రేమ్ రాజ్, హనుమాండ్ల మధు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు కొమ్మెర విశ్వేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శి అంతడుపుల నాగరాజు, టి.వి. రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కర్ర నరేందర్రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య మేజర్ న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**ముధోల్, జనవరి20,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సూర్య మేజర్ న్యూస్ దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. భైంసా ఆర్సీ సూర్య దినపత్రిక ప్రతినిధి ఛాతరాజు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అథిక్ ఉద్దీన్, కార్యాలయ సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు సూర్య దినపత్రిక అనునిత్యం వార్తలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ రావు పటేల్, సీనియర్ అసిస్టెంట్ రఘురాం, జూనియర్ అసిస్టెంట్లు సాయినాథ్, సోహైల్,టైపిస్టు రాణి, ముధోల్ మండల ప్రింట్ అండ్ మీడియా గౌరవ అధ్యక్షుడు మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముధోల్, జనవరి20,సూర్య మేజర్ న్యూస్**








విద్యా వైద్యంతోనే అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బాసర మండలంలోని కౌట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 19 లక్షల 50 వేల నిధులతో ఇటీవలే నిర్మించిన అదనపు తరగతి గదులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదనపు తరగతులు గదులు వల్ల విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాలల్లో వసతులు కల్పనే ధ్యేయంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని రూ. 16 లక్షల నిధులతో నిర్మించగా ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలు అనారోగ్య బారినపడ్డ రోగులకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలో వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. ధన్ రాజ్, అధికారులు, ఉపాధ్యాయులు, బాసర మండల జడ్పిటిసి వసంత రమేష్, ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్, ప్రజా ప్రతినిధులు, పలు గ్రామాల ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామ భక్తి చాటుకున్న రబింద్ర విద్యార్థులు

**ముధోల్, జనవరి20,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రంలోని రబింద్రా ఉన్నత పాఠశాలలో అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విద్యార్థులకు శ్రీ రాముడు, లక్ష్మణ, సీతాదేవి వేషధారణ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని పున ప్రతిష్ఠాపన సందర్భంగా మొగ్గుతో రాముడు, సీత, లక్ష్మణుల చిత్రాలను చక్కగా వేసి తమ రామ భక్తిని చాటుకున్నారు. చిన్నారుల వేషధారణ అందరిని పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో భక్తి భావం, ఆధ్యాత్మికత పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

సూర్య



# 18 సం.ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో 18 సం.లు వయస్సు నిండిన వారితో పాటు దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా శనివారం మంచిర్యాల పట్టణంలోని మజీద్వాడలో గల 190, 191, అశోక్‌రోడ్డులోని 202, హమాలివాడలోని 199, 200, 201 పోలింగ్ కేంద్రాలలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పష్టమైన ఫోటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని 18 సం॥ల వయస్సు నిండిన అర్హత గల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ విషయమై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6,7,8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకొని 18 సం॥ల వయస్సు నిండిన వారి వివరాలతో నూతన ఓటరు నమోదు చేయడం జరుగుతుందని, మరణించిన వారి వివరాలను ఓటరు జాబితా నుండి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీకి చర్యలు తీసుకోవాలని, పేరు, చిరునామా మార్పులు, సవరణలను పూర్తి స్థాయిలో సవరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 6న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై ఈ నెల 22వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించి ఫిబ్రవరి 2వ తేదీలోగా అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి 8వ తేదీన తుది ఓటరు జాబితా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్గాం శివ మల్లన్న ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ ఎమ్మెల్యే

**కాగజ్ నగర్,జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మండలంలోని పురాతన ఈస్గాం శివ మల్లన్న ఆలయంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బిజెపి నాయకులు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ జనవరి 22వ తేదీన అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగనుందని, అంతకు పూర్వమే అన్ని ఆలయాల్లో శుద్ధీకరణ నిర్వహించాలని మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.



# అంగరంగ వైభవంగా మహాయాగం ప్రారంభం

**మంచిర్యాల టౌన్ , జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన నరసింహ



సహిత విశ్వశాంతి శ్రీ రామాయణ మహాయాగం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శనివారం యాగం ఆరంభం సందర్భంగా శ్రీ విశ్వనాథ ఆలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో ఎమ్మెల్యే పిఎస్ఆర్,సురేఖ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కలశంను యాగశాలకు



తీసుకోవచ్చారు. విశ్వనాథ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర వాటర్ ట్యాంక్, మార్కెట్ రోడ్ మీదుగా యాగ స్థలం జడ్పీ బాయ్స్ హై స్కూల్ క్రీడా స్థలం వరకు కొనసాగింది. శోభయాత్రలో మహిళలు కోలాటం ఆకట్టుకుంది. ఈ యాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగశాలను దర్శించి ప్రతిక్షణం చేశారు. అనంతరం శ్రీరాములు,లక్ష్మణుడు,ఆంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.యాగం సందర్భంగా భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు. ఇదే రోజు సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, లలితా పారాయణం, భజన నిర్వహించారు. విశ్వశాంతి, మంచిర్యాల నియోజకవర్గంలో రామరాజ్య పాలన జరగాలని సంకల్పంతో యాగం తలపెట్టినట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.

# అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**మంచిర్యాల టౌన్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని మంచిర్యాల మున్సిపాలిటీలో శనివారం ప్రారంభించారు. 18 సంవత్సరాల వయసు నిండిన యువతి, యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు, ఓటర్ జాబితాలో సవరణలు కొందరు చేసుకున్నారు. మున్సిపాలిటీ వార్డులలో ప్రత్యేక ఓటర్ హక్కు నమోదు శిబిరాలను మంచిర్యాల నాయబ్ తహసిల్దార్ అంజలి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయబ్ తలసిల్దార్ అంజలి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటర్ జాబితాలో ఏమైనా సవరణలు ఈ రెండు రోజుల్లో జరిగే ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలలో పెట్టుకోవాలని కోరారు.



# మత్తు పదార్థాల వినియోగం యువత భవితకు నిరోధకం

**❊ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**



మత్తు పదార్థాలు, మద్య పానీయాల వినియోగం యువత భవిష్యత్తుకు నిరోధకమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్తోతో కలిసి జిల్లా పోలీసు, విద్య, వైద్య, అటవీ, వ్యవసాయ, సాంఘిక, ఆదాయ పన్ను, రెవెన్యూ శాఖల అధికారులు, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు, ఎన్.సి.బి. ప్రతినిధులతో మత్తు పదార్థాల నియంత్రణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మద్యానికి, మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మంచి భవిష్యత్తును దూరం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల సాగుపై మాదర ద్రవ్యాల చట్టం-1985 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేసే వారికి 20 సం.ల జైలు శిక్షణ, 2 లక్షల రూపాయల జరిమానా, అవసరం అయితే మరణ శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై పాఠశాలలు,కళాశాలలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో 8-హాబిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని, పట్టణ ప్రాంతాలు, కాలనీలు, పాఠశాలలు, హెూటళ్ళు, విక్రయ ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.జి.సి. సుబ్బారాయుడు, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య, ఆబ్కారీ శాఖ పర్యవేక్షక అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న చేపల మార్కెట్ బంద్

**నిర్మల్ జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**



పట్టణంలోని చేపల మార్కెట్ ఈనెల 22న బంద్ ఉంటుందని పట్టణ గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు. అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో చేపల మార్కెట్ బంద్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎవరు చేపల విక్రయం చేపట్ట రాదని సూచించారు. ఈ విషయం గమనించాలని జిల్లా ప్రజలను కోరారు.





## దేవరకోట ఆలయాన్ని దర్శించుకున్న రామాంజనేయ స్వామి

**నిర్మల్ జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం శ్రీ త్రిదండి రామాంజనేయ స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి రామాంజనేయ స్వామి ప్రవచనం చేశారు. ప్రతిరోజు ఆలయాన్ని భక్తులు విధిగా సందర్శించాలని సూచించారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన గుర్తింపు కార్మిక సంఘం నాయకులు



**శ్రీరాంపూర్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసి రాష్ట్ర నాయకులు శనివారము హైదరాబాద్లోని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సింగరేణిలో నూతన భూగర్భ గనులను తీసుకురావాలని, సింగరేణి యాజమాన్యం బిడ్‌లలో పాల్గొనే విధంగా యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని, సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, పెర్క్ పై ఐటి మినహాయింపును అధికారులకు చెల్లిస్తున్న యాజమాన్యం కార్మికులకు కూడా చెల్లించే విధంగా చూడాలని,ఇటీవల హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 149 మంది జూనియర్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలవుతున్న హై పవర్ కమిటీ వేతనాలను లేదా జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులను దశలవారీగా పర్మనెంట్ చేయాలని 2022 సెప్టెంబర్ నెలలో 18 రోజుల సమ్మె కాలంలో జరిగిన అగ్రిమెంటు లోని అంశాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లిస్తున్న బోనస్ను 20 శాతానికి పెంచాలని సింగరేణి సంస్థ వార్షిక లాభాల నుండి కార్మికులకు వాటా చెల్లించాలని నర్సరీ కార్మికులకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించి సీఎం పిఎఫ్ అమలు చేయాలని అన్నారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం చేయాలని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనివెళ్లగా సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య ,కె వీరభద్రయ్య, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ ,బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ ,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎర్రగాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన

**లక్షెట్టిపేట,జనవరి20.సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని వాగేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోలీసులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మన ఫోన్లకు, మన తల్లితండ్రుల ఫోన్లకు ఎవరైనా కాల్ చేసి బ్యాంకు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. ఫోన్ చేసి నేరగాళ్లు ఓటిపి.చెప్పమన్న చెప్పకూడదని ఎలాంటి బ్యాంకు పనులు ఉన్న నేరుగా బ్యాంకు కు వెళ్లి పనులు చేసుకోవాలన్నారు. అంతే కాకుండా బాంక్ అధికారులు ఫోన్ చెసి వివరాలు చెప్పని ఎట్టి పరిస్థితుల్లో అడగరని అన్నారు. మన తల్లి తండ్రులు కూడా ఆన్ లైన్ మోసలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా మహిళలు కళాశాలకు వచ్చి పోయే సమయంలో అక్కతాయిలు వేధిస్తే షీ టీమ్, 100కి కాల్ చేసి పిర్యాదు చేయాలని షీటీమ్, 100 డయల్ పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో. ఎస్సై లక్ష్మణ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు,



సూర్య



# అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపిన సిఓఈ విద్యార్థులు

**-జాతీయ స్థాయిలో జరిగిన రాతపరీక్షలో సత్తాచాటిన 6 మంది విద్యార్థులు**
**-షెడ్యూల్డ్ ప్రకారం ఆన్లైన్ ఇంటర్వ్యూకు సన్నద్ధంచేసున్న అధ్యాపకులు**
**-అభినందించిన గురుకులాల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్**



**బెల్లంపల్లి,జనవరి20,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా డిశంబర్ 24న జరిగిన అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ(బెంగుళూర్) ప్రవేశ పరీక్షలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థులు ఏకంగా ఆరుమంది ఇంటర్వ్యూకు అర్హత సాధించి సిఓఈ సత్తాచాటారు.అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో వివిధ దేశాలు,రాష్ట్రాల్లోని కళాశాల నుంచి యూనివర్సిటీ అడ్మిషన్ కోసం తీవ్ర స్థాయిలో పోటీపడుతారు.రాత పరీక్షతో పాటు ఆన్లైన్ మౌఖిక పరీక్ష నిర్వహించి విద్యార్థి శక్తి సామర్థ్యాన్ని గుర్తించి తుది ఫలితాలను ప్రకటిస్థారు.ఇంతటి పోటీ ఉన్న ఈ ప్రవేశ పరీక్షలో మిదటి దశలో ప్రతిభ చూపి ఆన్లైన్ ఇంటర్వ్యూకు ఆరుగురు విద్యార్థులు ఎంపికకావడం పట్ల సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ విద్యా సంవత్సరం సిఓఈ నుండి ఏకంగా ఆరుగురు విద్యార్థులు పుల్లూరి దీపక్,నగమళ్ళ గణేష్,గొల్ల బలరాముడు,గడపల సుమేధ్,బత్తుల మధు,బండారి శివమూర్తి లు రెండవదశ ఇంటర్వ్యూకు అర్హత సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని సంక్షేమ గురుకులాల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ ఐఏయస్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందించారు.లక్షల సంఖ్యలో పరీక్ష వ్రాసిన ఈ సెట్ కు రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకులాలనుండి ఈ పరీక్షకు 1623 మంది హాజరు కాగా 52మంది ఇంటర్వ్యూకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు.సిఓఈ లలో ఐఐటి,నీట్ తోపాటుగా పిల్లల అభిరుచులమేరకు పలు ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీల్లో సీట్లు సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్న హైయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ (హెచ్.ఈ.సి)పనివిధానాన్ని ఈ సందర్భంగా సెక్రెటరీ ప్రశంసించారు.అదేవిధంగా విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు పొందేలా ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ ఐనాల సైదులు,ఆధ్యాపకులను అభినందిస్తూ ఇంటర్వ్యూలో కూడా ప్రతిభ చూపేలా తర్ఫీదునివ్వాలని సూచించారు.ప్రతిష్టాత్మక అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ(బెంగుళూర్)లో ఈపాటికే 5మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు చేస్తుండటం విశేషం.ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అధ్యాపకులతో కలిసి పుష్ప గుచ్చాలిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్,జెవిపి కొక్కుల రాజేశ్వర్,హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ కో ఆర్డినేటర్ అవునూరి రవి,అకడమిక్ కో ఆర్డినేటర్ నాగిని శ్రీరామ వర్మ,అధ్యాపకులు పిన్నింటి కిర్ణ్,అనుముల అనిరుధ్,చందా లక్ష్మీనారాయణ, ఆకెనేపల్లి రాజేష్,యండి రఫి, మిట్ట రమేష్,శాతరాజు తిరుపతి,రాకేష్,సమెంధర్,తేజశ్వి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్యారమ్ ఎంపిక పోటీలలో ద్వితీయ స్థానం

**బెల్లంపల్లి టౌన్ ,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19,20వ తేదీల్లో హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి క్యారమ్ ఎంపిక పోటీలలో ఆదిలాబాద్ జిల్లా లోని దంతన్ పల్లికి చెందిన ఎం.డి. ఆర్బాజ్ ఖాన్ ద్వితీయ స్థానం పొందినట్లు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఆర్. బాలరాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. రాజన్న తెలిపారు. అండర్ 21 విభాగంలో ఈ ఘనత సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్బంగా ఆర్బాజ్ ఖాన్ ను పలువురు అభినందించారు.



## ఈ నెల 20, 21 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ డే - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్,జనవరి20,సూర్య మేజర్ న్యూస్**

సెకండ్ సమ్మరీ రివిజన్లో భాగంగా తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ వివిధ జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటరు జాబితా సవరణ ,కొత్త ఓటర్ నమోదు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, కొత్త ఓటర్ కార్డులను ముద్రించి పంపిణీ చేయాలని సూచించారు అంతేకాకుండా జనవరి 20 21 తేదీలలో ఓటరు నమోదు ఓటరు జాబితాలోని తప్పుల సవరణకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించబడుతున్నాయని, దీనికి సంబంధించి బిఎల్ఓ నుండి ప్రతి ఒక్క అధికారి అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జనవరి 20 ,21 తేదీలలో నిర్వహించబడే స్పెషల్ క్యాంపెయిన్ డే లో ప్రతి బిఎల్ఓ పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉండాలని అంతేకాకుండా ఇ ఆర్ ఓ లు, ఏ ఇ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రతి ఏ ఈ ఆర్ వో కనీసం 10 నుండి 15 పోలింగ్ బూతులు సందర్శించాలని దరఖాస్తులలో ఏవైనా తప్పులు దొర్లితే వెంటనే సరి చూడాలని, బిఎల్ఓ లకి సూపర్వైజర్లకి సూచించాలన్నారు. ప్రతి పోలింగ్ బూతు లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బిఎల్ఓ లు అందుబాటులో ఉండి కొత్త ఓటర్ నమోదు ఓటరు జాబితాలో తప్పుల సవరణ కోసం వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని పేర్కొన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు ఓటర్ జాబితాలో తప్పులు దొర్లిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న జిల్లాకు ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి రాక జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్ ఈ నెల 21న జిల్లాకు రానున్నారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 21న ఉదయం 10.30 గం?లకు నిర్వహించనున్న సమావేశానికి హాజరవుతారని, ఈ సమావేశానికి మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు హాజరవుతారని, జిల్లా శాఖల సంబంధిత అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## ఈ నెల 21న మంచిర్యాలలో జరగనున్న సమావేశానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్ ఈ నెల 21న ఉదయం 10.30 గంటలకు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు అవుతున్నారని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు హాజరు అవుతారని, ఈ క్రమంలో జిల్లాకు చెందిన అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## ఈ నెల 22న మద్యం,మాంసం దుకాణాలను బందు చేయాలని వినతి



**బెజ్జూర్,జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో శనివారం బెజ్జూర్ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా జావిద్ ఈనెల 22వ తేదీన మండలంలోని మద్యం దుకాణాలు,బెల్టు షాపులు మరియు మాంసం దుకాణాలు బందు ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ భూమేశ్వర్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఈనెల 22వ తేదీన అయోధ్యలోని రామాలయంలో శ్రీ రామచంద్రుడి ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులను మరియు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు మరియు ప్రభుత్వ కళాశాలకు ఆరోజున ప్రత్యేక సెలవు ప్రకటించి విద్యార్థులకు ప్రత్యేకంగా శ్రీరామచంద్రుని గురించి తెలియజెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో యువకులు మూసా అరుణ్,గోగునూరు తిరుపతి,తునికి రాజేష్,కుదురుపాక సంజీవ్,తొర్రెం తిరుపతి,తుమ్మల రవి,మొర్లే చంద్రశేఖర్,సాగర్,చిరంజీవి, మోహన్ పాల్గొన్నారు.

సూర్య



## ప్రజా క్షేత్రంలో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పోరాడాలి

### - ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



**ముధోల్, జనవరి20,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ. విఠల్ రెడ్డి అధ్యక్షతన భైంసా పట్టణంలో ముధోల్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో పరాజయం పొందామని అధైర్య పడవద్దు అందరూ కలిసి కట్టుగా ఉండి ప్రజాక్షేత్రంలో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర బాయి రాజన్న, ముధోల్ మండల పార్టీ అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, మండల సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏజాజ్ ఉద్దీన్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, ముధోల్ మాజీ సర్పంచ్ అనిల్, మండల వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీలు మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు మురళి గౌడ్, రమేష్ సెట్, ఫారుక్ అహ్మద్, అసిఫ్ పోతారెడ్డి పాల్గొన్నారు.

## 22న మాంసం అమ్మకాలు నిలిపివేయాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు

**తాండూరు,జనవరి20,సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 22న మండలంలో మాంసం అమ్మకాలు నిలిపివేయాలని శనివారం స్థానిక తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా



బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ 22వ తేదీ సోమవారం రోజున అయోధ్యలో శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున, సుమారు 500 సంవత్సరాల భారతీయుల పోరాటం వలన హిందువుల యొక్క ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడు కొలువు దీరుతున్న శుభ సందర్భమున తాండూర్ మండలంలో ఆరోజు మాంసం విక్రయించొద్దని ఆరోజు వ్యాపారాలు నిలిపివేయించాలని తహశీల్దార్‌ని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్ కుమార్,సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి దూడపాక భరత్,మండల ఉపాధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్,పుట్ట కుమార్,మండల కార్యదర్శి సిద్ధం మల్లేష్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,బిజెపి నాయకులు ఏముర్ల ప్రవీణ్,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన భారాస మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్

**సోన్,జనవరి 20 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామానికి చెందిన పలు కుటుంబాలను శనివారం భారాస రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు. వేదిక్ పాఠశాల కరస్పాండెంట్, సెక్రటరీ ఎం లింగయ్య మాతృమూర్తి నరసవ్వ చనిపోయారు. లింగయ్యను కలిసి మృతికి సంబంధించిన కారణాలు తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన బోడ రామవ్వ ,గుర్రం పోసులు ఇటీవల మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారికి మనో ధైర్యాన్ని కల్పించారు .ఆయన వెంట సర్పంచ్ లక్ష్మి రాజ నరసయ్య, మంజులాపూర్ పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు బర్మ గంగాదాస్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దేవేందర్ గౌడ్, వార్డు సభ్యులు శ్రీకాంత్ ,స్వామి ,రమణ ,మోహన్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలి లేకపోతే చర్యలు తప్పవు.అదనపు కలెక్టర్ రాహుల్



**వేమనపల్లి,జనవరి20, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శనివారం కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమనపల్లి మండలంలోని నీల్వాయి కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాల నందు 9వ , 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని పిల్లలూ కలలు కన్నా మార్గంలో ఎలా ముందుకు సాగాలో అనే కార్యచరణ పై ఉపాధ్యాయులకు , పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలు మరియు పాఠశాల సిబ్బంది, మండల స్థాయి అధికారులు గాలి మధు, సర్పంచ్, ఎంపీడీఓ, లక్ష్మయ్య ,తహసిల్దార్ సదానందం,శ్రీపతి బాపురావు, తిరుపతిరెడ్డి,డాక్టర్ రాజేష్ ,పశు వైద్యాధికారి, అరుణ , ఉమరాణి , సత్యప్రసాద్, ,సువర్ణ,సంతోష్ కుమార్, పోలీస్ అధికారులు, నీల్వాయి గిరిధర్ రెడ్డి, కస్తూరిబా గాంధి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మయూరి,లక్ష్మి నారాయణ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ తీర్థ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆలయాలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**లక్ష్మణ చాంద, 20 సూర్య మేజర్ న్యూస్:**

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ తీర్థ అభియాన్‌లో భాగంగా నిర్మల్ నియోజకవర్గంలో అతి పురాతన దేవాలయాలైన దిలవార్ పూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన కదిలి పాపేశ్వరాలయంతో పాటు, మామడ మండలం బుర్గుపల్లి గ్రామంలోని శివాలయంను దర్శించుకొని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆలయాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సంధర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమవ్వాలని కోరారు. అద్భుతమైన అయోధ్య రామాలయ నిర్మాణం భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనం. కట్టడంలో ఉన్న హస్తకళ నైపుణ్యం విస్మయాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రామ్‌నాథ్ ,అడ్వల రమేష్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువులతోపాటు ఆటలలో రాణించాలి

**నిర్మల్ జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక వశిష్ట పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు ఇన్చార్జి పద్మ, షీ టీం ఎస్ఐ సుమంగళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటలలో కూడా రాణించాలని తెలిపారు. ఇందులో ట్రాస్మ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఎఫ్ ఎస్ శివకుమార్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## బియ్యపు గింజలపై అయోధ్య రామాలయం ఆకృతి

**నిర్మల్ జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేటక్కు చెందిన రాజేంద్ర అనే కళాకారుడు వృత్తిరీత్యా ముంబయిలో నివాసం ఉంటున్నారు. రాజేంద్ర ఉడతా భక్తిగా తన కళనే రాముడికి నివేదించాలనుకున్నారు. ఈ క్రమంలో బియ్యం గింజలతో రామాలయ ఆకృతి రూపొందించారు. ప్రతి గింజపై శ్రీరామ్ అని రాసి వాటితో ఆలయాకృతిని తయారు చేశారు.

